**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 254 | ఆదివారం 13-04-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


### 11 ఏళ్ల తరవాత తల్లిదండ్రుల
## చెంతకు తనయుడు

**మెదక్,ఏప్రిల్12:** కొన్ని సందర్భాల్లో రీల్ సీన్స్ రియల్ సీన్స్ గా మారినప్పుడు ఆశ్చర్యపోవడం తప్పనిసరి అవుతుంది. తాజాగా ఇలాంటి ఘటనే మెదక్ జిల్లాలో చోటుచేసుకుంది. 2014లో 19 ఏళ్ళ వయసులో ఇంట్లో నుంచి వెళ్లిపోయిన ఓ యువకుడు 11 ఏళ్ల తర్వాత తిరిగి తల్లిదండ్రుల చెంతకు చేరాడు. కనిపోయించకుండా పోయిన కుమారుడు తమ చెంతకు చేరడంతో తల్లిదండ్రుల ఆనందానికి హద్దే లేకుండా పోయింది. కుటుంబంలో ఆనందం వెల్లువిరిసింది. 11 ఏళ్ల క్రితం కనిపోయించకుండా పోయిన కుమారుడిని మెదక్ జిల్లా పోలీసులు తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. 2014లో 19 ఏళ్ళు ఉన్నప్పుడు ఇంజనీరింగ్ చదివేటప్పుడు ఇంటి నుంచి వెళ్లిపోయాడు తేజసాయి. 11 ఏళ్లుగా కుమారుడి కోసం తల్లిదండ్రులు శ్రీనివాసరావు, శారద వెతుకుతున్నారు. ఈ నెల ఏప్రిల్ 3న మెదక్ ఎస్పీని కలిసి విషయం తెలియజేశారు తేజసాయి తల్లిదండ్రులు. రంగంలోకి దిగిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో సాయితేజ బెంగళూరులో ఉన్నట్టు- గుర్తించారు.

### డిజిటల్ పేమెంట్స్‌కు
## అంతరాయం
### సర్వర్ డౌన్‌తో ఇబ్బందులు



**హైదరాబాద్,ఏప్రిల్12:** డిజిటల్ పేమెంట్ సర్వీసులకు అంతరయాం ఏర్పడింది. యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ సిస్టమ్ మొరాయించిన నేపథ్యంలో.. ఆన్‌లైన్ కస్టమర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పెట్రోల్ బంకులు, షాపింగ్ మాల్స్, హాస్పిటల్స్, హౌటళ్ల వద్ద.. యూపీఐ పేమెంట్స్ నిలిచిపోయాయి. ఒకవేళ పేమెంట్ చేసినా.. ఎర్రర్ అని లేదా పెండింగ్ అని చూపించాయి. దేశవ్యాప్తంగా యూపీఐ సమస్యలు వచ్చినట్లు- సోషల్ మీడియా యూజర్ల ద్వారా తెలిసింది. డౌన్‌డిటెక్టర్ వెబ్‌సైట్ ద్వారా యూఐపీ పేమెంట్ సమస్యలు వెల్లడయ్యాయి. ఆ వెబ్‌సైట్ ప్రకారం ఈరోజు మధ్యాహ్నం వేళ పేమెంట్స్ సమస్యలు తీవ్రంగా వచ్చినట్లు- తెలుస్తోంది. పేమెంట్స్ చేయడంలో సుమారు 66 శాతం మంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 34 శాతం మందికి ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ చేయడం కష్టంగా మారింది. చాలా వరకు బ్యాంకులు, యాప్‌ల్లో ఈ సమస్య తలెత్తింది. అయితే ఏ కారణం చేత .. యూపీఐ పేమెంట్స్ నిలిచిపోయాయో ఇంత వరకు స్పష్టం కాలేదు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కానీ దిగ్గజ యూపీఐ ఎ÷-లాట్‌ఫామ్స్ కానీ దీనిపై వివరణ ఇవ్వలేదు.

## 400 ఎకరాలు ఎవరికి తాకట్టుపెట్టారు
### ఎమ్మెల్యే హరీష్ రావు అనుమానం

**హైదరాబాద్,ఏప్రిల్12:** కంచ గచ్చిబౌలి భూములను మేము తనఖా పెట్టుకోలేదని ఐసీఐసీఐ బ్యాంకు విడుదల చేసిన ప్రకటనపై మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. టీ-జీఐఐసీ ద్వారా 400 ఎకరాలు తనఖా పెట్టి రుణం పొందామని అసెంబ్లీలో నేను అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పింది. మరి నేడు ఐసీఐసీఐ బ్యాంక్ మేము తనఖా పెట్టుకోలేదు అని చెబుతోంది. అంటే ఆ 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూమిని ప్రభుత్వం ఎవరి వద్ద తనఖా పెట్టినట్లు- రేవంత్ రెడ్డి తన బ్రోకర్ కంపెనీలకు తనఖా పెట్టారా 400 ఎకరాల తనఖా విషయంలో దాగి ఉన్న చీకటి కోణం ఏమిటి? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.





# రాష్ట్రపతికీ గడువు

**గవర్నర్ పంపే బిల్లులపై 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలి: సుప్రీం కోర్టు**

**దేశచరిత్రలో తొలిసారి రాష్ట్రపతికి గడువు నిర్దేశించిన సర్వోన్నత న్యాయస్థానం**

**జాప్యమైతే కారణాలు రాష్ట్ర ప్రభుత్వాలకు తెలపాలి**

**గవర్నర్లకే కాదు రాష్ట్రపతికి కూడా**

**సంపూర్ణ వీటో అధికారం ఎంతమాత్రం లేదు**

**తమిళనాడు గవర్నర్ కేసులో సుప్రీం పూర్తి తీర్పు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** గవర్నర్లు పంపే బిల్లులపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలంటూ సాక్షాత్తూ రాష్ట్రపతికి గడువు నిర్దేశిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. అంతకుమించి ఆలస్యమైతే.. జాప్యానికి సహేతుక కారణాలను సైతం నమోదు చేసి, సంబంధిత రాష్ట్రాలకు ఆ విషయాన్ని తెలపాలని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మహదేవన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది. ఒకవేళ.. ఏదైనా బిల్లు రాజ్యాంగ విరుద్ధంగా ఉందని రాష్ట్రపతి భావిస్తే, ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా దానిపై సుప్రీంకోర్టు సలహా తీసుకోవచ్చని సూచించింది. అలాగే.. గవర్నర్లు పంపే బిల్లులపై నిర్దేశిత గడువులోగా ప్రెసిడెంట్ ఏ చర్యా తీసుకోకపోతే, రాష్ట్ర ప్రభుత్వాలు కోర్టులను ఆశ్రయించి, రాష్ట్రపతికి వ్యతిరేకంగా రిట్ ఆఫ్ మాండమస్ జారీ చేయాల్సిందిగా కోరుతూ రిట్‌పిటిషన్లు దాఖలు చేయొచ్చని పేర్కొంది. అదే సమయంలో.. గవర్నర్లు పంపే బిల్లులపై రాజ్యాంగంలోని 201వ అధికరణ ప్రకారం రాష్ట్రపతి వ్యవహరించాలని.. రాష్ట్రాలు సైతం కేంద్రం అడిగే ప్రశ్నలకు వేగంగా సమాధానాలు ఇచ్చి సహకరించాలని, కేంద్ర ప్రభుత్వం చేసే సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. దేశ సర్వోన్నత న్యాయస్థానం ఇలా రాష్ట్రపతికి ఒక అంశంలో నిర్ణయం తీసుకోవడానికి గడువును నిర్దేశిస్తూ తీర్పునివ్వడం దేశ చరిత్రలోనే ఇది తొలిసారి. శాసనసభ ఆమోదించి పంపిన బిల్లులపై గవర్నర్ రవి ఏ నిర్ణయమూ తీసుకోకుండా తొక్కిపెడుతున్నారంటూ తమిళనాడు సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం తనకున్న విశేషాధికారాలను ఉపయోగించి ఆ బిల్లులు ఆమోదం పొందినట్టుగా ఏప్రిల్ 8న తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. ఎన్నికైన ప్రజాప్రభుత్వాలు పంపే బిల్లుల విషయంలో నిర్ణయానికి సంబంధించి.. నాడు గవర్నర్లకు గడువు విధించిన సుప్రీంకోర్టు రాష్ట్రపతికి సైతం గడువును నిర్దేశించడం విశేషం. ఈమేరకు 415 పేజీల తీర్పు కాపీని సుప్రీంకోర్టు శుక్రవారం రాత్రి 10.54 గంటలకు తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. గవర్నర్‌కుగానీ, రాష్ట్రపతికిగానీ సంపూర్ణ వీటో అధికారాలు లేవని సుప్రీం తన తీర్పులో తేల్చి చెప్పింది. "ఏ బిల్లు విషయంలోనూ గవర్నర్‌కు సంపూర్ణ వీటో అధికారాలు ఉండవని మేం (తీర్పులోని ముందరి పేరాల్లో) పేర్కొన్నాం. అదే ప్రమాణాన్ని.. రాష్ట్రపతికి వర్తింపజేయకుండా ఉండడానికి మాకు ఏ కారణమూ కనపడట్లేదు. రాజ్యాంగం అంతటా కనిపించే ఈ ప్రామాణిక సూత్రానికి రాష్ట్రపతి ఏమీ మినహాయింపు కాదు. అటువంటి అదుపులేని (హద్దుల్లేని) అధికారాలు ఈ రెండు రాజ్యాంగ పదవుల్లో ఏ ఒక్కదానికీ ఉండరాదు" అని తీర్పులో స్పష్టం చేసింది. ఏదైనా ఒక బిల్లు రాష్ట్ర జాబితాలోనిదై ఉండి.. ఆ బిల్లును రాష్ట్ర మంత్రివర్గ సలహాకు విరుద్ధంగా గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు పంపినప్పుడు, ఆ బిల్లును ఎక్కువకాలం పెండింగ్‌లో పెడితే.. న్యాయ సమీక్షలో భాగంగా కోర్టులు ఆ బిల్లు నిలుపుదలకు గల కారణాలను పరిశీలించవచ్చని సుప్రీం దర్మాసనం స్పష్టం చేసింది.

### తమిళనాడు బిజెపి అధ్యక్షుడిగా
## నాగేంద్రన్
### కిషన్ రెడ్డి సమక్షంలో సజావుగా ఎన్నిక



**చెన్నై,ఏప్రిల్12:** భాజపా తమిళనాడు అధ్యక్షుడిగా పార్టీ నేత, తిరునల్వేలి ఎమ్మెల్యే నైనార్ నాగేంద్రన్ ఎన్నికయ్యారు. అన్నామలై రాజీనామాతో పార్టీ కొత్త అధ్యక్షుడని ఎన్నుకుంది. అన్నా డిఎంకెతో పొత్తు కుదరిని దరిమిలా మరుసటి రోజే కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరగడం గమనార్హం. చెన్నైలో నిర్వహించిన పార్టీ సమావేశంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ ఛుగ్‌లు ఈమేరకు ప్రకటన చేశారు. నాగేంద్రన్ ఒక్కరి నుంచే నామినేషన్ రావడంతో ఆయనకే ఈ పదవి ఖరారైంది. ఈ ఎన్నిక వెనక కేంద్ర మంత్రి అమిత్ షా నిర్ణయాలు కీలకంగా పనిచేసినట్లుగా సమాచారం. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాజపా, అన్నాడీఎంకేలు జట్టు-కట్టిన వేళ ఈ పరిణామం చోటుచేసుకుంది. కన్యాకుమారి జిల్లా నాగర్‌కొయిల్ సమీపంలోని వడివీశ్వరంలో 1960లో నాగేంద్రన్ జన్మించారు. ముందు అన్నాడీఎంకేలో ఉన్న ఆయన.. అనంతరం భాజపాలో చేరారు. 2020 జులై నుంచి కాషాయ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. జయలలిత, పన్నీరుసెల్వం ప్రభుత్వాల్లో పలు శాఖలకు మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. ప్రభుత్వ పాలన, ప్రజలతో మేమకం, రాజకీయాల్లో వ్యూహాలపై పట్టు- ఉండటంతో.. అధిష్ఠానం ఆయన వైపు మొగ్గుచూపినట్లు- విశ్లేషకుల అంచనా. అన్నాడీఎంకే, భాజపాలను సమన్వయం చేసుకోవడంలో కీలకంగా వ్యవహరిస్తారని భావిస్తున్నారు.

### అమెరికా-చైనా దేశాల మధ్య
# సుంకాల యుద్ధం...

**- బంగారం ధరలకు భారీగా రెక్కలు - ఐదుశాతానికి పడిపోయిన బంగారం కొనుగోళ్లు**





**న్యూఢిల్లీ,ఏప్రిల్12:** అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతున్నది. ఈ క్రమంలో బంగారం ధరలు పతనమయ్యాయి. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో 3200 డాలర్లకు చేరింది. ఈ ప్రభావం భారతీయ మార్కెట్లపై సైతం కనిపిస్తున్నది. ముంబయిలో 24 క్యారెట్ల బంగారం శనివారం మధ్యాహ్నం వరకు పది గ్రాములకు రూ.96,600కి చేరగా.. 22 క్యారెట్స్ గోల్డ్ రూ.87,460 వద్ద కొనసాగింది. శుక్రవారంతో పోలిస్తే బంగారం ధర రూ.2వేల వరకు పెరిగిందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. బంగారం రికార్డు స్థాయి ధర రూ.లక్ష మార్క్‌ని చేరుకునేందుకు కేవలం రూ.4,500 దూరంలో ఉన్నది. ఈ క్రమంలో జవేరి బజార్‌లో రీసైకిల్ చేసిన బంగారం అమ్మకాలు, కొనుగోళ్లు పెరిగాయి. బంగారం ధర రికార్డు స్థాయిలో ఉండడంతో ప్రస్తుతానికి ఆభరణాల కొనుగోళ్లు జరగడం లేదని వ్యాపారులు చెప్పారు. పెళ్లిళ్ల సీజన్ కారణంగా 80శాతం మంది వినియోగదారులు రీసైకిల్ చేసిన బంగారాన్ని అంటే.. పాత ఆభరణాలను కొత్తగా తయారు చేయించుకుంటున్నారని చెప్పారు. పాత బంగారాన్ని అమ్మి దాని స్థానంలో కొత్త ఆభరణాలను కొనుగోలు చేస్తున్నట్లు- చెప్పారు. కస్టమర్లు బంగారు నాణేలు, గతంలో కొనుగోలు చేసిన బంగారాన్ని విక్రయిస్తూ ఆభరణాలుగా మార్చుకుంటున్నారన్నారు. ఇంత ఎక్కువ ధరలు ఉన్నా.. 5శాతం వరకు కొత్త కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఇందులో అధిక ఆదాయవర్గం మాత్రమే షాపింగ్ చేస్తున్నట్లుగా కనిపిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. వెండితో చేసిన చిన్న వస్తువులను కొనుగోలు చేస్తున్నారని.. ఇందులో బహుమతులుగా ఇచ్చే కాళ్ల పట్టీలు, తేలికపాటిక వస్తువులకు 10శాతం వరకు డిమాండ్ ఉంటుందని చెప్పారు. ప్రస్తుతానికి, వినియోగదారులు బంగారం కొనడానికి ముందు కొంచెం ఓపికపట్టాలని.. పెట్టుబడి పెట్టాలనుకుంటే సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా గోల్డ్ ఈటీఎఫ్‌లో పెట్టుబడి పెట్టాలన్నారు. ఎందుకంటే బంగారం ఖరీదైందని.. ప్రస్తుతం దాన్ని భౌతికంగా కాకుండా ప్రణాళికాబద్ధంగా కొనుగోలు చేయాలని చెప్పారు. అమెరికా -చైనా మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తత, సుంకాల ఆందోళనల కారణంగా ఇటీ-వల కొద్దిరోజులు ధరలు పతనమయ్యాయి. కానీ, తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ధర రికార్డు స్థాయిలో 3200 డాలర్లకు చేరింది. రాబోయే రోజుల్లోనూ పసిడి, వెండి ధరలు సైతం పెరగడం ఖాయమని మార్కెట్ వర్గాలు పేర్కొంటు-న్నారు. అనిశ్చితి వాతావరణంలో భౌతికంగా బంగారం కొనుగోలు చేయకుండా.. సురక్షితమైన పెట్టు-బడుల్లో ఒక-టైన గోల్డ్ ఈటీ-ఎఫ్ ద్వారా పెట్టు-బడులను ఎంచుకోవచ్చని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

## శివాజీ చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

**మాతృభూమికిసే చేసేందుకు శివాజీ స్ఫూర్తి రావాలి**

**కేంద్రహోంమంత్రి అమిత్ షా**



**ముంబై,ఏప్రిల్12:** ఛత్రపతి శివాజీ మహారాజ్ గురించి ప్రతీ భారతీయుడికి బోధించాలని, ప్రతీ తల్లి తన బిడ్డకు చెప్పాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ప్రతీ భారతీయుడికి మాతృభూమికి సేవ చేయడం, సుపరిపాలనలో ఆదర్శవంతమైన మరాఠా సామ్రాజ్య స్థాపకుడి గురించి చెప్పాలని కోరారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్ర మంత్రి షా మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్‌ని మహారాష్ట్రకే పరిమితం చేయవద్దని, ఆయన నుంచి దేశం, ప్రపంచం ప్రేరణ పొందుతుందని చెప్పారు. రాజమాత జిజియా బాయి యువ శివాజీ మనసులో మంచి విలువలను నింపారని, స్వరాజ్యం, స్వధర్మం, భాషను పునరుద్ధరించడానికి ఆమె ప్రేరణనిచ్చిందని అమిత్ షా అన్నారు. చిన్నతనంలోనే మొత్తం దేశాన్ని ఏకం చేసి విముక్తి చేయాలనే ఆలోచనను ఆమె శివాజీకి ఇచ్చిందని, జిజౌ మా సాహెబ్ కూడా హిందవి స్వరాజ్యాన్ని స్థాపించడానికి శివాజీ మహారాజ్‌కి ప్రేరణగా నిలిచిందని చెప్పారు. భారతదేశంలో ప్రతీ బిడ్డ కూడా ఛత్రపతి చరిత్రను తెలుసుకోవాలని, వారికి తెలియజేయడం మనందరి బాధ్యత అని చెప్పారు. 12ఏళ్ల బాలుడు సింధు నుండి కన్యాకుమారి వరకు కాషాయ జెండాను ఎగురవేస్తానని ప్రమాణం చేశాడు. నేను చాలా మంది వీరుల జీవిత చరిత్రలను చదివాను, కానీ అజేయమైన సంకల్ప శక్తి, గొప్ప వ్యూహం, ఈ వ్యూహాన్ని విజయవంతం చేయడానికి సమాజంలోని ప్రజలందరినీ ఏకం చేయడం ద్వారా, మరాఠాలు అపజయం లేని సైన్యాన్ని నిర్మించారు. వారు మొఘల్ సామ్రాజ్యాన్ని నాశనం చేశారు. వారి పోరాటం ఫలితంగా దేశం రక్షించబడింది, భాష రక్షించబడింది. స్వాతంత్ర్యం తర్వాత, మనం ప్రపంచంలోనే ఉన్నతంగా నిలుస్తున్నాం' అని అమిత్ షా అన్నారు. నేడు హిందవి స్వరాజ్ కోసం బలమైన సంకల్పం ఏర్పడిందని, భారతదేశం స్వాతంత్యం÷-ర వచ్చి 100 ఏళ్లు పూర్తి చేసుకునే సమయానికి ప్రపంచంలోనే తొలిస్థానలో ఉంటామని ఆయన అన్నారు.

### బిఆర్ఎస్ రజతోత్సవ సభకు
## అనుమతి ఎందుకివ్వరు

**పార్టీ పరంగా మాకు అత్యంత కీలకమైన సభ ఇది**

**ప్రభుత్వం తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**హైదరాబాద్,ఏప్రిల్12:** 2025 సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి కీలకమని పేర్కొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హన్మకొండ సమీపంలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు ఇప్పటివరకు పోలీసులు అనుమతులు ఇవ్వలేదని ఆరోపించారు. మార్చి 28న అనుమతికి దరఖాస్తు చేసినప్పటికీ ఇంకా ప్రతిస్పందన లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందని, రాష్ట్రం రూపుదిద్దుకునే దశలో పుట్టిన ఈ పార్టీ ఇప్పటికి అరవై లక్షల సభ్యులను కలిగి ఉందన్నారు. రజతోత్సవం ప్రభుత్వానికి విరుద్ధంగా నిర్వహించే సభ కాదు, ఇది మేం ప్రతి సంవత్సరం జరుపుకునే వార్షికోత్సవ సభ మాత్రమేనని స్పష్టం చేశారు. బస్సుల కోసం ఇప్పటికే ...10 కోట్లను చెల్లించామని, ఈ సభ అనంతరం ఏడాది పాటు- రజతోత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు.

### విజయశాంతి దంపతులకు
# బెదిరింపులు
### చంద్రకిరణ్‌పై ఫిర్యాదుతో పోలీస్ కేసు నమోదు

**హైదరాబాద్,ఏప్రిల్12:** కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులకు బెదిరింపులు వచ్చాయి. ఈ ఘటనపై బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో విజయశాంతి భర్త శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదు చేశారు. 4 ఏళ్ల క్రితం చంద్రకిరణ్‌రెడ్డి తమను సంప్రదించి, సోషల్ మీడియాలో కంటె-ట్ క్రియేటర్‌గా తనను తాను పరిచయం చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విజయశాంతి వద్ద సోషల్‌మీడియా హ్యాండ్లర్‌గా అవకాశం ఇవ్వాలని కోరినట్లు వివరించారు. చంద్రకిరణ్‌రెడ్డి మాతో కలిసి పనిచేస్తూ తన సొంత వ్యాపారాన్ని బలపరుచుకున్నారు. స్వలాభం కోసం మా పేరును వాడుకున్నారు. అతని పనితీరు నచ్చకపోవడంతో చంద్రకిరణ్ సేవలను వినియోగించుకోలేదు. మేం భాజపాలో ఉన్నప్పుడు అతడితో పరిచయం ఏర్పడింది. ఆ పార్టీలో ఎదిగేందుకు చంద్రకిరణ్ మమ్మల్ని వాడుకున్నారు. భాజపాలో నుంచి బయటకు వచ్చాక అతడి నుంచి మెసేజ్ వచ్చింది. పెండింగ్‌లో ఉన్న నగదు చెల్లింపులు చేయగలరా అని అందులో ఉంది. ఈక్రమంలో మావద్ద బకాయిలు ఏమీ లేవని సమాధానమిచ్చాం. అయితే ఏప్రిల్ 6న చంద్రకిరణ్‌రెడ్డి బెదిరింపు సందేశం పంపాడు. బకాయిలు తీర్చకుంటే మీారు శత్రువులు అవుతారని మెసేజ్ చేశాడు. ఆమోదయోగ్యం కాని రీతిలో సందేశాలు ఉన్నాయి. చంద్రకిరణ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు వివిధ సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. మా ఇద్దరినీ చంపేస్తా - రోడ్డుకీడుస్తా అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులను బెదిరిస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులకు విజయశాంతి దంపతులు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ విషయం వెలుగుచూసింది. అయితే చంద్రశేఖర్ పనితీరు నచ్చకపోవడం, సరైన ఫలితాలు రాకపోవడంతో శ్రీనివాస ప్రసాద్ అతడిని ఆఫీసు నుంచి పంపించేశారు. కొన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న చంద్రశేఖర్.. ఇటీవల శ్రీనివాస్ ప్రసాద్‌కు మెసేజ్ చేశాడు. డబ్బులు ఎప్పుడిస్తారంటూ నిలదీశాడు.

## కామ్రేడ్ సూరబాక నాగన్నకు విప్లవ జోహార్లు

### -జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య



**తోవ్వ,బయ్యారం,ఏప్రిల్ 12.**
బయ్యారం మండలం రామగుండల గ్రామ పంచాయతీలో సింగారం గ్రామానికి చెందిన కామ్రేడ్ సూరబాక నాగన్న శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మరణించారు. 1969 నుండి కమ్యూనిస్టులతో ప్రయాణాన్ని ప్రారంభించిన నాగన్న కుటుంబం ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ చివరిదాకా ఆ జండాతోనే కొనసాగారు. నాగన్న తమ్ముడు సూరబాక క్రిష్ణ ఎమర్జెన్సీ కాలంలో పోలీసులచే బూటకపు ఎన్ కౌంటర్ చేయబడ్డాడు. నాగన్న భార్య కూడా పార్టీకి అండదండగా నిలబడేవారు. పోలీసు నిర్బంధం, మాఫియా ముఠా దాడులు కొనసాగిన కాలంలో కూడా వాటిని ఎదుర్కొని దృడంగా నిలబడ్డారు. నాగన్న భార్య కరోనా కాలంలో మృతి చెందారు. ఆ తర్వాత కూడా నాగన్న పార్టీ మద్దతుదారుగా కొనసాగుతూ అమరుడయ్యాడు. నాగన్న మృతదేహంపై పార్టీ నాయకులు ఎర్ర జండాను కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ నాగన్న కుటుంబం ప్రజల కోసం విలువైన త్యాగాలు చేసిందని, తుదిశ్వాస వరకు ఆదర్శ కమ్యూనిస్టుగా నాగన్న జీవించాడని అన్నారు. నాగన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని యువతరం ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా డివిజన్ నాయకులు మోకాళ్ళ మురళీ కృష్ణ, బానోత్ నర్సింహా, మేకపోతుల నాగేశ్వరరావు, భూక్యా రాము, వాసం బుచ్చిరాములు, గట్ల లక్ష్మయ్య, మాడె రంగయ్య, గుగులోత్ ధర్మా, జిన్నారపు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

### సంగోడిలో సంగమేశ్వర స్వామి ఆలయంలో

## ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

### డాక్టర్ వంపూరు గంగులయ్య



**అల్లూరి జిల్లా, తొవ్వ ప్రతినిధి. (ప్రశాంత్) ఏప్రిల్ 12**
పాడేరు మండలం మినుములూరి పంచాయతీ సంగోడి గ్రామంలో శనివారం అత్యంత వైభవంగా సంగమేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన జరిగింది. ఈ మహత్కార్యానికి జనసేన పాడేరు అరకు పార్లమెంటు ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య తన కుటుంబ సమేతంగా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంగమేశ్వరునికి ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం చేపట్టిన ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గంగులయ్య మాట్లాడుతూ భగవంతుని కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు, ఆ సంగమేశ్వరునికి ధన్యవాదాలు తెలిపారు. ఈ మహత్కార్యంలో తనను భాగస్వామ్యం చేసినందుకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఇక్కడ ఆలయ నిర్మాణంతో ఆదివాసి ప్రాంతానికి ప్రత్యేక ప్రభావాన్ని సంతరించుకుందని పేర్కొన్నారు. గ్రామస్తులు, ఓం శాంతి వారు సంయుక్తంగా ఈ ఆలయ నిర్మాణానికి సహకారం అందించాలని పేర్కొన్నారు. స్పటిక లింగాకార నిర్మాణంలో కూడా ఏజెన్సీ ప్రాంతంలో మొదటిది కావడం విశేషం అన్నారు. ఆదివాసి ప్రాంతంలో ఆధ్యాత్మిక ఆధ్యాత్మికతను పెంపొందించడంలో హెూం శాంతి తీవ్రంగా కృషి చేస్తుందనడంలో సందేహం లేదన్నారు. పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న గిరిజన ప్రాంతంలో ఆధ్యాత్మిక అభివృద్ధి కూడా తోడు కావడం సంతోషదాయకమన్నారు. పర్యాటకులు కూడా ఈ మహా శివలింగాన్ని సందర్శించి ఈ ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆకాంక్షించారు.

### వరంగల్ వేదిక సిద్ధం పల్లెలు

## పల్లెలుగా కదులుతోంది బిఆర్ఎస్

### - కెటిఆర్ సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వాంకుడొత్ తరుణ్ నాయక్



**తొవ్వ, కేసముద్రం, ఏప్రిల్ 12:**
వరంగల్ ను గమ్యంగా చేసుకుని రాష్ట్ర వ్యాప్తం గా బిఆర్ఎస్ కార్యకర్త లు, ప్రజలు ఉత్సాహం తో కదలికలోకి వచ్చారు. "పల్లె పల్లె కదలి రావాలి " నినాదంతో ప్రతి ఊర్లో నూ చైతన్యం వెల్లివిరు స్తోంది. 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తిచేసుకున్న భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) మరోసారి ప్రజల మద్దతుతో ముందుకు సాగేందుకు సిద్ధమవుతోందనీ కెటిఆర్ సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వాంకుడొత్ తరుణ్ నాయక్ అన్నారు . ఈ సభ కేవలం ఒక రాజకీయ కార్యక్రమం కాదు. ఇది ఒక విశాల సంకల్పానికి సంకేతం. ఉద్యమాన్ని గుర్తు చే సుకుంటూ, భవిష్యత్తు దిశగా ప్రజలను నడిపించే ప్రయ త్నం. ఉద్యమ కాలం నుంచీ సాధన వరకూ మార్గనిర్దేశ కుడిగా నిలిచిన నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ఇప్పుడు భవిష్యత్తు తలుపులు తట్టేందుకు సిద్ధమవు తున్నారు. గ్రామాలన్నీ ఒక్కటై, బండి మీద బండి, పాదా లపై పాదాలు వేసుకుంటూ, ఒకే నినాదంతో ముందుకు సాగుతున్నాయి "మన తెలంగాణ కోసం మళ్లీ కసితో ముందుకు!" ప్రతి వాడలోనూ, ప్రతి గూడెం లోనూ ఉద్యమాత్మక జోష్ చల్లరాని ఉత్సాహాన్ని నింపు తోంది. ఈనేపథ్యంలో, కేటీఆర్ సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వాంకుడొత్ తరుణ్ నాయక్ ప్రజలకు పిలుపునిచ్చారు. వెనుకంజ లేదు వెనక్కి తిరిగే అవసరం లేదు. అన్నదమ్ములారా అక్కచెల్లెళ్ళారా బండి ఎక్కండి, నడిచి రండి వరంగల్ సభను ఘనవిజయం చేద్దామన్నారు .

## భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి




**తొవ్వ,కేసముద్రం, ఏప్రిల్ 12:**
భవన నిర్మాణ కార్మిక సంఘంలోపని చేస్తున్న కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శంకర్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్ అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం గ్రామంలో ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును ఎత్తివేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పండుతుందన్నారు. కార్మికులకు రావలసిన నష్టపరిహారం సకాలంలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వలస కార్మికుల వల్ల స్థానికంగా పెయింటింగ్ వృత్తినే నమ్ముకుని ఉన్న కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు అన్నారు. కార్మికులకు రావలసిన నష్టపరిహారాన్ని సకాలంలో అందించాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, శాశ్వత అంగవైకల్యానికి 6 లక్షలు ఇవ్వాలని, సహజ మరణానికి 500000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎ ఐ టి యు సి మండల ప్రధాన కార్యదర్శి మంద భాస్కర్, అధ్యక్షులు చొప్పరి శేఖర్, ఎస్ కే ఇమామ్ యూనియన్ సభ్యులు, దల్వాయి శ్రీను ,కిషన్ రావు, కట్కూరి శ్రావణ్ ,లైసెట్టి భాస్కర్, దండు యాకయ్య, జన్ను రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య మృతికి సంతాపం

### మొక్కలు నాటిన జడ్పీహెచ్ఎస్ కేసముద్రం

### విలేజ్ పాఠశాల ఉపాధ్యాయ బృందం



**తొవ్వ,కేసముద్రం, ఏప్రిల్ 12:**
శనివారం అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించిన వనజీవి పద్మశ్రీ రామయ్య మృతికి సంతాపంగా జడ్పిహెచ్ఎస్ కేసముద్రం విలేజ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య మరియు ఉపాధ్యాయ బృందం మొక్కలు నాటి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాంనర్సయ్య మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వాస్తవ్యుడైన దరిపల్లి రామయ్య పర్యావరణం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి అడవులను పెంచాలన్న ఉద్దేశంతో మూడు కోట్ల మొక్కలు నాటాలన్న లక్ష్యాన్ని ఏర్పరచుకొని సుమారు కోటి మొక్కలు నాటారని కొనియాడారు. రామయ్య గారి సేవను గుర్తించిన కేంద్ర ప్రభుత్వము 2017 లో పద్మశ్రీ అవార్డును ప్రధానము చేసిందన్నారు. ప్రతి మనిషి వనజీవి రామయ్య గారిని ఆదర్శంగా తీసుకొని మొక్కలు నాటితే పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి లింగమూర్తి, ఎస్ సుధాకర్ సిహెచ్ శరత్, ఫిజికల్ డైరెక్టర్ పద్మ మొదలగు వారు పాల్గొన్నారు.

### ఉత్సాహభరితంగా యూనిటీ కప్

## చింతపల్లి సీజన్-3 క్రికెట్ టోర్నీ

### ఐపీఎల్ మాదిరి చీర్ గర్ల్స్ సందడిభారీగా తరలివచ్చిన ప్రేక్షకులు



**అల్లూరి జిల్లా,చింతపల్లి, తొవ్వ ప్రతినిధి. (ప్రశాంత్) ఏప్రిల్ 11**
చింతపల్లిలో జరుగుతున్న అంతర్రాష్ట్ర 'ది యూనిటీ కప్ చింతపల్లి సీజన్-3' క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా సాగుతుంది. శనివారం జరిగిన పోటీలు అత్యంత రసవత్తరంగా సాగాయి. ముఖ్యంగా 40 ప్రోస్ జట్టు మరియు ఐటీడీఏ క్వార్టర్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌కు ప్రేక్షకుల నుండి విశేష స్పందన లభించింది. పొట్టి ఫార్మాట్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో ఐటీడీఏ క్వార్టర్స్ జట్టు మొదట బ్యాటింగ్ చేస్తూ 10 ఓవర్లలో 73 పరుగులు చేసింది. అనంతరం బరిలో దిగిన 40 ప్రోస్ జట్టు ప్రారంభం నుంచే దూకుడుగా ఆడి చివరి ఓవర్లో ఉత్కంఠ భరితంగా లక్ష్యాన్ని చేధించి విజయాన్ని అందుకుంది. 40 ప్రోస్ జట్టుకు మద్దతుగా చీర్ గర్ల్స్ చేసిన నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. దీంతో మైదానం మొత్తం పండగ వాతావరణాన్ని తలపించింది. అనేక గ్రామాల నుండి క్రికెట్ అభిమానులు భారీగా తరలివచ్చి మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షిస్తూ ఆటగాళ్లకు మద్దతు పలికారు. ఉత్సాహభరితంగా సాగుతున్న ఈ టోర్నమెంట్ ప్రతి మ్యాచ్ క్రికెట్ ప్రేమికుల్ని ఎంతగానో అలరిస్తోంది.

### పెద్దగెడ్డ, కొండవంచుల ప్రధాన రహదారి

## మరమ్మత్తు పనులకు కృషి చేయండి

### రహదారి పరమత్తులు నిర్వహించి రవాణా వ్యవస్థను పునరుద్ధరించండి

### ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సత్తిబాబు




**అల్లూరి జిల్లా, చింతపల్లి తొవ్వ ప్రతినిధి (ప్రశాంత్) ఏప్రిల్ 12 :-**
మండలంలోని ఎర్రబొమ్మల పంచాయతీలో గత కొన్నేళ్లుగా మరమ్మతులకు గురైన పెద్దగెడ్డ నుంచి సాడిక, ఎర్ర బొమ్మల మీదుగా కొండవంచుల వెళ్లే ప్రధాన రహదారి మరమ్మత్తు పనులకు కృషి చేయాలని ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు సెగ్గె సత్తిబాబు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనూజా రాణి ముఖ్యఅతిథిగా విచ్చేశారన్నారు. ఈ సందర్భంగా తమ పంచాయతీలో గత కొన్నేళ్లుగా పెద్దగెడ్డ, కొండ వంచుల ప్రధాన రహదారి మరమ్మత్తులకు గురై అధ్వాన్నంగా తయారు కావడంతో అటువైపుగా తిరిగే ఆర్టీసీ సర్వీసును రద్దు చేశారన్నారు. రహదారి అధ్వాన్నం కావడం, ఆర్టీసీ సర్వీసును రద్దు చేయడం, రవాణా సదుపాయం లేకపోవడంతో ఈ పంచాయతీలోనే 19 గ్రామాల ప్రజలు ఏ చిన్న సమస్య వచ్చినా మండల కేంద్రానికి రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యను పార్లమెంటు సభ్యురాలు తనూజ రాణి దృష్టిలో పెట్టడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన ఆమె సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ వేబ్రిడ్జి ప్రారంభం



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :ఏప్రిల్ 12**
రామన్నపేట మండలం మునిపంపుల గ్రామం మునిపంపుల గడ్డ ప్రాంతంలో పరమేష్ శ్రీను నరేందర్ ఏర్పాటు చేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ వేబ్రిడ్జి ని శనివారం సీనియర్ అడ్వాకెట్ జినుకల ప్రభాకర్ , మోత్కూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశిష్టి అతిథులుగా పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్, మునిపంపుల మాజీ సర్పంచ్ యాదాసు యాదయ్య, దుబ్బాక మాజీ సర్పంచ్ గుండాల నర్సింమ్మ, క్రిష్ణా రెడ్డి, ధనంజయ్, శోభన్, పద్మారెడ్డి, రచ్చ రమేష్ పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

### అపరిష్కృత సమస్యల పరిష్కారానికి

## నిధులు మంజూరు చేయండి

### పార్లమెంటు సభ్యురాలు దృష్టికి మండల సమస్యలు

### సమస్యల పరిష్కారానికై వినతి పత్రాలు సమర్పించిన ప్రజాప్రతినిధులు, హిందూ ముస్లిం, క్రిస్టియన్ మతస్తులు




**అల్లూరి జిల్లా, చింతపల్లి తొవ్వ ప్రతినిధి (ప్రశాంత్) ఏప్రిల్ 12 :**
గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ మతాలకు చెందిన ప్రముఖులు అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మా తనూజరాణి ని కోరారు. ఈ మేరకు సర్పంచ్ లు, ఎంపిటిసి లతో పాటు ఆయా సంఘాల ప్రతినిధులు దరఖాస్తులను ఆమెకు అందజేశారు. మండలంలో ప్రధానంగా త్రాగునీరు, రహదారి, రవాణా సౌకర్యం, గృహాలు మంజూరుతో పాటు, వివిధ సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని కోరారు. అదే విధంగా స్థానిక క్రైస్తవ సంఘాలకు చెందిన ప్రతినిధులు గ్రామంలోని క్రైస్తవ శ్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మించాలని వినతి పత్రం సమర్పించగా, ముస్లింలు సామాజిక భవనం మంజూరు చేయాలని కోరారు. ఇదే క్రమంలో హిందువులు హిందూ స్మశాన వాటిక వద్ద దహన సంస్కారాలు నిర్వహించే స్టాండ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా అన్ని పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు తమ తమ పంచాయతీలలో త్రాగునీరు సిమెంటు రహదారుల కల్పనకు కృషి చేయాలని వినతి పత్రాలు అందించారు. అనంతరం పార్లమెంట్ సభ్యురాలు తనుజారాణిని దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు పుష్పలత, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, వైస్ ఎంపీపీలు శారద, వెంగళరావు, అన్ని పంచాయతీల ప్రజా ప్రతినిధులు, అధికారులతో పాటు ముస్లిం, క్రిస్టియన్, హిందూ మతస్తులు పాల్గొన్నారు.

### గ్రీన్ ఫీల్డ్ హైవే కాంట్రాక్టర్

## వేధింపులు భరించలేక కార్మికుడి ఆత్మహత్య

### బీహార్ రాష్టానికి చెందిన వ్యక్తిగా గుర్తించిన పోలీసులు



**తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్12**
గ్రీన్ ఫీల్డ్ హైవే కాంట్రాక్టర్ వేధింపులు భరించలేక కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని నరసింహుల గూడెం స్టేజి సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం మండలంలోని నరసింహుల గూడెం గ్రామ సమీపంలో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల కోసం ఏర్పాటుచేసిన క్యాంపులో నిర్మాణ పనుల కోసం గ్రీన్ ఫీల్డ్ హైవే కాంట్రాక్టర్ బీహార్ నుంచి కార్మికులను వివిధ పనుల నిమిత్తం క్యాంపుకు తీసుకువచ్చారు ఈ క్రమంలో క్యాంపులో బ్రిక్స్ లోడింగ్ అన్ లోడింగ్ లో పనిచేస్తున్న కార్మికుడి నిపని గంటల ప్రకారం కాకుండా అదనంగా పనిచేయిస్తూ వేధింపులకు గురి చేస్తున్నాడని మనస్తాపం చెంది క్యాంపు లోనే చెట్టుకు ఉరి వేసుకుని మంజిత్ కుమార్ ( 23) ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. గతంలో పని భారం భరించలేక అనేకమంది కార్మికులు వెళ్లిపోయినట్లు వారు తెలిపారు. మృతికి కారణమైన దోషులను గుర్తించి న్యాయం చేయాలని కార్మికులు ప్రభుత్వాన్ని కోరారు. కాగా సంఘటన స్థలానికి చేరుకున్న స్థానిక ఎస్సై చిర్రా రమేష్ బాబు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతికి గల కారణాలను దర్యాప్తు చేసి నిందితులను గుర్తించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## ఈ-శ్రమ్ నమోదు ప్రారంభం

### అసంఘటిత కార్మికులకు రూ.2 లక్షల బీమా లభ్యం



**అల్లూరి జిల్లా, చింతపల్లి తొవ్వ ప్రతినిధి, (ప్రశాంత్) ఏప్రిల్ 12 :**
చింతపల్లి మండలంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈశ్రమ్ పోర్టల్ ద్వారా ఉచిత నమోదు ప్రక్రియ ప్రారంభమైందని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కార్మికులకు సామాజిక భద్రతతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా ప్రతి కార్మికుడు ప్రధాని సురక్ష బీమా యోజన కింద రూ.2 లక్షల ప్రమాద బీమా పొందే అర్హత కలిగినవారవుతారన్నారు. అంతేకాకుండా, వలస కార్మికులను గుర్తించేందుకు మరియు వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ డేటాబేస్ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పథకానికి 16 నుండి 59 సంవత్సరాల వయస్సు కలిగినవారు, ఆదాయపు పన్ను చెల్లించని వారు, ఈపీఎఫ్ మరియు ఈఎస్ఐ లాంటి సదుపాయాలు లేని అసంఘటిత రంగ కార్మికులు అర్హులని వివరించారు. రైతులు, వ్యవసాయ కూలీలు, భవన కార్మికులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, మిడ్ డే మిల్ వర్కర్లు, విద్యా వాలంటీర్లు, హమాలీలు మొదలైనవారు ఇందులో చేరవచ్చని చెప్పారు. నమోదు కోసం ఆధార్ (ఈ కేవైసీ కలిగి ఉండాలి), ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ లేదా బయోమెట్రిక్ ఫింగర్ ప్రింట్, రన్నింగ్ బ్యాంక్ ఖాతా వివరాలు అవసరమని చెప్పారు. ఈ సదుపాయం గ్రామ వార్డు సచివాలయాలు మరియు కామన్ సర్వీస్ సెంటర్లలో అందుబాటులో ఉందని తెలిపారు. నమోదు చేసుకునే సమయంలో చిరునామా తప్పనిసరిగా అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలానికి చెందినదిగా ఉండాలని అధికారులు ఆయన స్పష్టం చేశారు. ఈ సర్టిఫికెట్ ద్వారా కార్మికులు భవిష్యత్తులో ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలన్నింటికీ లబ్ధిదారులుగా నిలవవచ్చని ఎంపీడీవో శ్రీనివాసరావు పేర్కొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 12**
రామన్నపేట మండల కేంద్రంలోని జేపీ ఫంక్షన్ హాల్ లో శనివారం రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన ఆముద రమేష్ కుమార్తె వివాహానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం ,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, ఎండి అమీర్ ,పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ ,నాయకులు మిరియాల మల్లేశం, బొడ్డు అల్లయ్య ,లవణం రాము, బాలగోని శివ ,ఎండి అజాజ్, జాల అమరేందర్ రెడ్డి, లవణం ఉపేందర్, ఎండి మోసబ్, చెరుకు ఉపేందర్, కుక్కు సాయి గణేష్, శ్రీను ,యాదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# చింతపల్లి టీ జంక్షనులో ముమ్మర వాహన తనిఖీలు ఎస్ఐ వెంకటరమణ




**అల్లూరి జిల్లా, చింతపల్లి. తొవ్వ ప్రతినిధి. (ప్రశాంత్) ఏప్రిల్ 11 :**
చింతపల్లి మండలంలో ట్రాఫిక్ నియంత్రణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు టి జంక్షన్ వద్ద ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎం. వెంకటరమణ మాట్లాడుతూ, వాహనదారులు ప్రయాణించే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. అలాగే, డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ వంటి వాహన ధ్రువపత్రాలు అనివార్యంగా వెంట తీసుకెళ్లాలని సూచించారు. ధ్రువపత్రాలు లేకపోతే వాహనాలపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీలు అదనపు ఎస్పీ నవజ్యోతి మిశ్రా ఆదేశాల మేరకు, సీఐ వినోద్‌బాబు పర్యవేక్షణలో కొనసాగాయన్నారు. తనిఖీల సందర్భంగా వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని వివరించారు. ఇక, యువత అసాంఘిక కార్యకలాపాలు, మత్తు పదార్థాల వాడకానికి దూరంగా ఉండాలని సలహా ఇచ్చారు. ఈ నెల 24 నుంచి 27 వరకు నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతరను దృష్టిలో ఉంచుకుని, సమాజ వ్యతిరేక శక్తుల చొరబాటును నిరోధించేందుకు ముందస్తు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. అలాగే, మన్యం ప్రాంతాల నుంచి మైదాన ప్రాంతాలకు అక్రమంగా గంజాయి తరలింపు జరిగితే, అందుకు సంబంధించి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పూర్తి స్థాయిలో పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో టాపర్‌గా నజీర్ భాషా

### ఏపీఆర్ కళాశాల ప్రధానాచార్యులు రామేశ్వరం

**అల్లూరి జిల్లా, చింతపల్లి. తొవ్వ ప్రతినిధి (ప్రశాంత్) ఏప్రిల్ 12**



: శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో స్థానిక ఏ పీ ఆర్ కళాశాలకు సంబంధించి ద్వితీయ సంవత్సరం విద్యార్థి, స్థానిక తెదేపా నాయకుడు, దివంగత షేక్ నాజర్ వల్లి మనుమడు షేక్ నజీర్ భాషా 1000 మార్కులకు గాను 914 మార్కులు సాధించి టాపర్ గా నిలిచినట్లు ఆ కళాశాల ప్రధానాచార్యుడు రామేశ్వరం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల నుంచి ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 149 మంది పరీక్షకు హాజరు కాగా వారిలో 145 మంది ఉత్తీర్ణులు అయ్యారని, వారిలో షేక్ నజీర్ భాషా 914 మార్కులతో టాపర్ గా నిలిచాడన్నారు. అదే క్రమంలో మొదటి సంవత్సరం విద్యార్థులు 156 మంది పరీక్షలకు హాజరు కాగా 126 మంది ఉత్తీర్ణులు అయ్యారని, 422 మార్కులతో పాంగి ఇస్సాకు టాపర్ గా నిలిచాడని షేక్ నజీర్ భాషా కు 97.32%, పాంగి ఇస్సాకు 81 శాతం మార్కులతో కళాశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని, వీరిని స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన విద్యార్థులు విద్యా ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

## కామ్రేడ్ సూరబాక నాగన్నకు విప్లవ జోహార్లు

### -జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య



**తోవ్వ,బయ్యారం,ఏప్రిల్ 12.**
బయ్యారం మండలం రామగుండల గ్రామ పంచాయతీలో సింగారం గ్రామానికి చెందిన కామ్రేడ్ సూరబాక నాగన్న శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మరణించారు.1969 నుండి కమ్యూనిస్టులతో ప్రయాణాన్ని ప్రారంభించిన నాగన్న కుటుంబం ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ చివరిదాకా ఆ జండాతోనే కొనసాగారు.నాగన్న తమ్ముడు సూరబాక క్రిష్ణ ఎమర్జెన్సీ కాలంలో పోలీసులచే బూటకపు ఎన్ కౌంటర్ చేయబడ్డాడు.నాగన్న భార్య కూడా పార్టీకి అండదండగా నిలబడేవారు.పోలీసు నిర్భందం, మాఫియా ముఠా దాడులు కొనసాగిన కాలంలో కూడా వాటిని ఎదుర్కొని దృడంగా నిలబడ్డారు.నాగన్న భార్య కరోనా కాలంలో మృతి చెందారు.ఆ తర్వాత కూడా నాగన్న పార్టీ మద్దతుదారుగా కొనసాగుతూ అమరుడయ్యాడు.నాగన్న మృతదేహంపై పార్టీ నాయకులు ఎర్ర జండాను కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ నాగన్న కుటుంబం ప్రజల కోసం విలువైన త్యాగాలు చేసిందని,తుదిశ్వాస వరకు ఆదర్శ కమ్యూనిస్టుగా నాగన్న జీవించాడని అన్నారు.నాగన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని యువతరం ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా డివిజన్ నాయకులు మోకాళ్ళ మురళీ కృష్ణ, బానోత్ నర్సింహా,మేకపోతుల నాగేశ్వరరావు, భూక్యా రాము,వాసం బుచ్చిరాములు,గట్ల లక్ష్మయ్య,మాడె రంగయ్య,గుగులోత్ ధర్మా,జిన్నారపు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

**తోవ్వ, ప్రతినిధి. ఏప్రిల్ 11**



విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని జమస్థాపురం, రూప తండా లో జరిగింది. రైతు భూక్య రవి గురువారం తన పొలం వద్ద ఎద్దులను మేత మేపుతుండగా పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు ఒక ఎద్దు వెళ్లగానే షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. వ్యవసాయ పనులకు ప్రధాన ఆధారమైన ఎద్దు మృతి తో కుటుంబం ఆర్థికంగా నష్టపోయింది.. వారు కన్నీరుమున్నీరు గా విలపించారు. కాగా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ఎద్దులు మృతి చెందాయని బాధిత రైతులు ఆరోపించారు. ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేషి కుటుంబాన్ని ఆదుకోవాలని తొర్రూరు ప్యాక్స్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ రావు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## మా భూమి రథయాత్రని విజయవంతం చేయాలి



**యాదాద్రి జిల్లా:వలిగొండ: తోవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 12**
తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ ల రాజ్యసాధనకై ధర్మసామాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మా భూమి రథ యాత్రని విజయవంతం చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా నాయకులు ఎర్ర రాకేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని గోకారం గ్రామంలో ఈ నెల 14 నుండి 11 జులై 2028 వరకు ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష కిలోమీటర్ల భూమి పాద యాత్ర పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడుతూ ఈ నెల 14 న బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భముగా ఆదిలాబాద్ జిల్లా డైట్ కాలేజీలో యాత్ర ప్రారంభం అవుతుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం గడప గడపకు పాదయాత్ర ఉంటుందని అన్నారు. ఈ భూమి యాత్ర 39 నెలలపాటు కొనసాగుతూ 11 జులై 2028 న ముగుస్తుందని అన్నారు. ఈ బహిరంగ సభకు ఈ ప్రాంతం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బందెల రవి మహారాజ్, నాయకులు లింగస్వామి, అనిల్ రాజు, సాయి వరుణ్, ఎల్లయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### మే 20 నా జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు



**తొవ్వ ,ప్రతినిధి ,ఏప్రిల్ 12:**
కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన లేబర్ కోడులు కార్మికులపాలిటీ మరణ శాసనాలని అవి అమల్లోకి వస్తే కార్మిక వర్గం కట్టు బానిసలుగా మారతారని వాటిని వెంటనే రద్దు చేయాలని అందుకని మే 25 జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అన్నారు. శనివారం సిఐటియు కార్యాలయంలో వాసం దుర్గారావు అధ్యక్షతన జరిగిన సిఐటియూ పట్టణ స్థాయి సమావేశంలో రాజు మాట్లాడారు. కేంద్రంలోని మోడీ సర్కారు కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు బానిసలుగా చేయడం కోసం కొత్త లేబర్ కోడ్లను తీసుకొని వచ్చారని అవి అమల్లోకి వస్తే కార్మికులు యాజమాన్యాలకు బానిసలుగా మారే ప్రమాదం ఉందని అన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా కార్మిక చట్టాలు, హక్కులు సాధించారని వాటిని రద్దు చేయడం కోసమే కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని అన్నారు. లేబర్ కోళ్లు అమల్లోకి వస్తే 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తారని, సామాజిక భద్రత పథకాలను తగ్గిస్తారని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వారికి అప్పజెప్తారని ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశంలోని అన్ని కార్మిక, ఉద్యోగ సంఘాలు ఐక్యమై మే 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నాయని దానిలో కార్మిక వర్గం అంతా భాగస్వామ్యులు కావాలని కోరారు. సిఐటియు పట్టణ కన్వీనర్ కుమ్మరి కుంట్ల నాగన్న మాట్లాడుతూ కార్మికుల యొక్క దీక్షా దినమైన మే డే ను పట్టణంలో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. మేడే సందర్భంగా పెద్ద ఎత్తున అరుణ పతాకాలను ఎగురవేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు కోటేశ్వరరావు, స్నేహబిందు, ఆండాలు,వెంకన్న, రవి, బాలు,జనార్ధన్, హేమ, లక్ష్మణ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కడియం దమ్ముంటే రాజీనామా చేసి మళ్లి పోటీచేయ్

**సచ్చిన పాము కు పాలుపోసిన కేసీఆర్ నే కాటేసినవాడు**

**" శ్రీహరి "…. రాజయ్య**

**కడియం శ్రీహరే "ఘనపురం" అభివృద్ధి కి అడ్డుకట్ట " పళ్ళ "**

**ఉమ్మడి జిల్లాకి కడియం ఏమిచేసిండో చెప్పాలి మాజీ ఎమ్మెల్యేలు**

**"దాస్యం " నన్నపునేని "**

**హనుమకొండ మీడియా సమావేశంలో మాజీ మంత్రి "ఎర్రబెల్లి "**




**తొవ్వ , హనుమకొండ , ఏప్రిల్ 12 :**
కడియమాశ్రీహరి చరిత్ర హీనుడని 2014 ఎన్నికలో ఓడిపోతే చేరదీసి ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చిన కేసీఆర్ నే వెన్నుపోటు పొడిచిన వాడని దమ్ముంటే కడియం శ్రీహరి ఘ్నపురం లో రాజీనామా చేసి తిరిగి ఎన్నికలో పోటీచేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య అన్నారు . శనివారం హనుమకొండ జిల్లాలోమాజీ ఎమ్మెల్యే లు దాస్యం వినయ భాస్కర్ , నన్నపునేని నరేందర్ , రాజయ్య ల ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి దయాకర్ రావు పార్టీ సీనియర్ నాయకులు జనగామ శాసన సభ్యులు పళ్ళ రాజేశ్వర్ రెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ కడియం శ్రీహరి అనుచిత వాక్యాలు చేయడం సరికాదని అయన ఉమ్మడి జిల్లా కి ఏమిచేసారో చెప్పాలన్నారు , రాజయ్య మాట్లాడుతూ ఘనపురం అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దయతోనే నేనే చేసానని అయన ఒక పనిచేసినట్టు నిరూపిస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటానన్నారు . పళ్ళ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఘనపురం అభివృద్ధికి అడ్డుకట్ట వేసిందే కడియం శ్రీహరి అని ప్రజలుఇప్పటికే ఎన్నికలు అధికారం కోసం నీచ రాజకీయాలు కడియం శ్రీహరికె సాధ్యం …. ఎర్రబెల్లి అధికారం కోసం ఎంత నీచనికైనా ఒడిగట్టే వాడు కడియం శ్రీహరి అని అయన తాటికొండ రాజయ్య పై చేసిన వాక్యాలు సరి కావని ఉద్యమం కోసం అధికార పార్టీ ఎమ్మెల్యే పదవిని ఒదులుకుని తెలంగాణ కోసం పోరాడిన నేత ని, మారో నేత పళ్ళ రాజేశ్వరెడ్డి రెండుసార్లు ఎమ్మెల్సీ గా ఒకసారి ఎమ్మెల్యే గా గెలిచిన నేత అని అటువంటి వారిని విమర్శించడానికి "కడియం" నోరు ఎలా వస్తుందని అన్నారు 25 ఏండ్ల చరిత్రలో ఏనాడూ తెలంగాణ కి మద్దతు పలుకలేదని ఎటు అధికారం ఉంటే అంటూ వెళ్లే నీకు మాట్లాడే అర్హత లేదని ఎద్దేవా చేశారు , ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులూ బి ఆరేస్ శ్రేణులు పాల్గొన్నారు .

## మహానేతకు విగ్రహం శుభపరిణామం

### వొడితల ప్రణవ్ బాబు



**హుజురాబాద్/ఏప్రిల్ 12**
మహానీయుల విగ్రహాల ఏర్పాటు శుభపరిణామమని, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ బాబు అభిప్రాయపడ్డారు. హుజురాబాద్‌కు చెందిన పీవీ సేవా సమితి, అలయన్స్ క్లబ్ ప్రతినిధులు శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిశారు. అనంతరం హుజరాబాద్ లోని సైదాపూర్ రోడ్డు వద్ద దివంగత ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహ ఏర్పాటుపై ఆయనకు వినతి అందజేశారు.ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ.. సమాజానికి గొప్ప సేవలందించిన మహానేతల్లో పీవీ ముందుండారన్నారు. ఆయన తీసుకువచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ అభివృద్ధికి దోహదపడ్డాయని గుర్తుచేశారు. మహనీయుల విగ్రహాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. విగ్రహ ఏర్పాటుకు పూర్తి మద్దతు అందిస్తామన్నారు. ఈ మేరకు ముందుకొచ్చిన సంస్థలను అభినందించారు.పీవీ సేవా సమితి అధ్యక్షుడు తూము వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే పీవీ జయంతి నాటికి విగ్రహ ఏర్పాటును పూర్తి చేసి అభిమానుల సమక్షంలో ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తోట రాజేంద్రప్రసాద్, అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు బి.మనోజ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం వద్ద కొనుగోలు కేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేయాలి



**(తిమ్మాపూర్ ఎప్రిల్ 12):-**
తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో రోడ్లపైనే ఆరబోసి అమ్ముకుంటున్న వడ్లను సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బోయిని తిరుపతి సందర్శించి మాట్లాడుతూ మండలంలో వరి కోతలు మొదలయిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఐకెపి, డీసీఎంస్, పిఎసిఎస్, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో రోడ్లపైనే రైతులు వడ్లను ఆరబోసి ప్రవేటు వ్యక్తులకు అమ్ముకుంటున్నారని ఇదే అదునుగా భావించి దళారులు రైతుల వద్ద నుండి ప్రభుత్వ రేటు కన్నా రెండు నుంచి మూడు వందలు తక్కువకు కొనుగోలు చేస్తున్నారు అని అలాగే తూకం లో కూడా మూడు కిలోల వరకు ఎక్కువ తూకం వేయడం తో రైతు నష్టపోవాల్సి వస్తుందని ప్రభుత్వం జిల్లా స్థాయి అధికారులు తక్షణమే స్పందించి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో గ్రామాలలో కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేసి దళారుల దోపిడిని అరికట్టి రైతులను కాపాడాలని సిపిఐ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి ముత్త స్వామి, సీనియర్ నాయకులు గుంటి అయిలయ్య, ముత్త మల్లయ్య, శ్రీశైలం కొమురయ్య, తిరుపతి, మేకల శ్రీనివాస్, గట్టయ్య, ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆబుదాబిలో జానపద గీతాలాపనలో విజేతగా నిలిచిన బత్తిని రాజాగౌడ్

**జగిత్యాల**



యూఏఈ అబుదాబి లో ఉన్న వెల్లుల్ల గ్రామా వాసి బత్తిని రాజాగౌడ్, నాడు సామాజిక కార్యక్రమాలు,చేసి మారుమూల గ్రామాల్లో, ప్రజలను చైతన్యవంతులను చేసి,ఎమ్మెల్యే, ఎంపీ, మినిష్టర్, సేవా సంస్థలతో, జిల్లా స్థాయిలో "గ్రామీణ కళజ్యోతి" అవార్డు,రాష్ట్ర స్థాయిలో ఏపీజే అబ్దుల్ కలామ్ అవార్డు, అంతర్జాతీయ స్థాయలో సౌదీ అరేబియా బెస్ట్ సింగర్ అవార్డు,ఇవే కాకుండా మరో 49,అవార్డులు అందుకున్నాడు రాజా గౌడ్. శుక్రవారం యూఏఈ గల్ఫ్ కామ్ కార్మిక గీత ఆలాపన పదవ వార్షికోత్సవం సందర్బాంగా యూఏఈ లో ఉన్న గల్ఫ్ కార్మికుల కోసం పాటల పోటీలు నిర్వహించిన మా గల్ఫ్ కామ్, ఇందులో థర్డ్ ప్రైజ్ సిగార్ అవార్డ్ కు విజేత గా నిలిచిన ప్రస్తుత ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షులు బత్తిని రాజగౌడ్, మాట్లాడుతూ ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న మా గల్ఫ్ వారికి ధన్యవాదాలు తెలిపిన బత్తిని రాజగౌడ్.జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో,గల్ఫ్ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉన్నాడు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gm
NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMED

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు    జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు    మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.

**తొవ్వ**

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

ఆదివారం 13 ఏప్రిల్ 2025    పేజీలు 2



# వనజీవి ప్రకృతి ప్రేమికుడు

# ఇక లేరు...

## పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి



**చెట్ల కోసం జీవితం అంకితం చేసిన మహనీయుడు**

**మహబూబాబాద్ టు ఖమ్మం మార్గ్ "వనజీవి " పేరు పెట్టాలి ...**

**అయన మృతి పై ప్రధాని ,ముఖ్యమంత్రి నేతల సంతాపం....**



**తొవ్వ ,ప్రతినిధి .ఏప్రిల్ 12:** మొక్కలంటే పెట్టడమే కాకుండా వాటిని ప్రాణ సమానంగా సంరక్షించి ఎన్నో చెట్లకు జీవం పోసిన మహనీయుడు వనజీవిగా, ప్రకృతి ప్రేమికుడిగా, చెట్ల మనిషిగా, కోటి మొక్కలు నాటిన వ్యక్తిగా, పద్మశ్రీ అవార్డు దక్కించుకున్న వనజీవి రామయ్య (87) ఇక లేరు.శనివారం తెల్లవారుజామున ఆయన నిద్రలోనే కన్ను మూశారు. కొద్ది రోజులుగా



అనారోగ్యంతో బాధపడుతున్న రామయ్య రోజువారీగా నిద్ర లేవకపోవడంతో కుటుంబసభ్యులు ప్రభుత్వా సుత్రికి తరలించగా.. డాక్టర్లు పరీక్షించి గుండెపోటుతో మరణించారని ధ్రువీకరించారు. అయితే. తన జీవితాన్ని మొత్తం తన భ్యార్యతో కలిసి విత్తనాలు నాటడం, మొక్కలు పెంచడం, కుటుంబ సభ్యులను, ఇతర చుట్టుపక్కల వారిని భాగస్వాములను చేసి వృక్ష ప్రపంచాన్ని తయారుచేయడమే లక్ష్యంగా పనిచేశారు. 2017లో భారత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. పచ్చదనం కోసం మాత్రమే కాదు, సామాజిక చైతన్యం కోసం కూడా రామయ్య నిరంతర కృషి చేశారు. ఆయన ద్విచక్ర వాహనంపై 'వృక్ష రక్ష అభియాన్' అనే పేరుతో పల్లె పల్లెకి తిరిగి, చెట్లను నాటి, మొక్కల ప్రేమను విశ్వానికి తెలిజేశారు.

## అవార్డులు..

వనజీవి రామయ్య చేసిన విశేష కృషికి ఎన్నో సంస్థలు పురస్కారాలు అందించాయి. 1995లో కేంద్రం వనసేవా అవార్డును అందజేసింది. 2005లో సెంటర్ ఫర్ మీడియా సర్వీస్ సంస్థ ఢిల్లీలో వనమిత్ర అవార్డును మాజీ ప్రధాని పీవీ" నర్సింహారావు చేతుల మీదుగా అందుకున్నారు. జిల్లా కలెక్టర్లు గిరిధర్, రాజేంద్ర నరేంద్ర నిమే, శశిభూషణ్ కుమార్ లక్ష్మీపార్థసారథి భాస్కర్, అజయ్ ప్రకాశ్ సాహ్ని, నర్సింహారావు, చేతుల మీదుగా పలు అవార్డులు అందుకున్నారు. కోటికిపైగా మొక్కలను నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన రామయ్యకు యూనివర్సల్ గ్లోబల్ పీస్ అనే అంతర్జాతీయ సంస్థ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ క్రమంలో రామయ్య కృషి పట్టుదలకు ఆకర్షితులైన జిల్లా యంత్రాంగం.. ఒక ద్విచక్ర వాహనాన్ని పెట్రోలు ఖర్చులకు రూ.1,500 ఇస్తున్నారు. ఆయనైతే ప్రస్తుతం ఆ మోటార్ సైకిల్ పని చేయకపో వడంతో తిరిగి తన పాతసైకిల్ ప్రధాని,మోడీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రతిపక్ష నేత కేసీఆర్ సంతాపం పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా బతికిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల ప్రధాని మోడీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రతిపక్ష నేత కేసీఆర్ , ఇతర ప్రముఖులునేతలు సంతాపం తెలిపారు

## మొక్కలతోనే అయన బతుకు...

ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లికి చెందిన దరిపెల్లి రామయ్య చెట్లను ప్రాణ ప్రదంగా చూసుకు నేవారు. మొక్కలు పెంచడానికి 50 ఏళ్లుగా అలుపెర గని శ్రమించారు. ఐదవ తరగతి చదువుకున్న రామయ్య.. తన టీచర్ జి.మల్లేశం ప్రభోదించిన మొక్కల పెంపకంతో లాభాలు పాఠం అతనిలో ఒక మహోత్తర కార్యానికి అంకురార్పణ చేసింది. అతడి ఆలోచనలను తన ఇంటి నుంచే ప్రారంభించారు. తన ఇంటిలోని 40 గుంటల స్థలంలో జీవనానికి ఒక చిన్న ఇంటిని నిర్మించుకొని మిగతా స్థలమంతా మొక్కలతో నింపి వాటి పెంపకానికి నడుం బిగించారు. తన నలుగురు పిల్లలతో సమానంగా ప్రతి మొక్కకు ప్రాణ ప్రదంగా చూసుకుంటూ పెద్దచేశారు. ఇంటిని చెట్లతో నింపి ఇంట గెలిచిన రామయ్య తన లక్ష్యాన్ని ఖమ్మం జిల్లాపై గురిపెట్టారు. రోడ్ల కి ఇరువైపులా మొక్కలు నాటుతూ వాటిని సంరక్షణకు కుటుంబ సభ్యులకు చెట్ల పేర్లు కూడా పెట్టి వారితో కలిసి సంరక్షించేవారు .. వనజీవి రామయ్య చెట్లను ఎంతగా ప్రేమించేవారంటే అతని కుటుంబ సభ్యులకు పెట్టిన పేర్లే నిదర్శనం. మనవ రాళ్లకు హరిత లావణ్య, చందన పుష్ప, కబంధ పుష్ప, వనశ్రీ అంటూ మొక్కల పేర్లు పెట్టారు. అలాగే తనకుమారుడు సైదయ్య, సత్యనా రాయణ, కనకయ్య కూతురు సైదమ్మ వివాహాల శుభలేఖలపై వృక్షాల గురించి సమాచారం కూడా ముద్రించారు. తన ధర్మ సహచరణి జానకమ్మతో సహా ఎవరికి ఏ రోగమొచ్చినా మొక్కల ఆకులతోనే వైద్యం చేస్తుండేవారుప్రభుత్వ కార్యాలయాలలో గుడి ,బడి చర్చి ,మసీద్ ,రోడ్లు గుట్టల డొంకలు అనే తేడా లేకుండా ఎక్కడ స్థలం దొరికితే అక్కడ చెట్లను నాటేవారు వనజీవి రామయ్య పెట్టిన చెట్ల తో నేడు ఖమ్మం నుంచి మహబూబాబాద్ రోడ్డు పచ్చదనం పరవళ్లు తొక్కుతుంది ,అరహదారికి వనజీవి పేరు పెట్టాలనిప్రతిపక్ష నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు .



# ఇల్లందకుంట జాతరలో భక్తుల కోసం చలివేంద్రం ఏర్పాటు

**5ఏళ్ళు గా నిర్వహిస్తున్న బాల్య మిత్రుల సేవాసమితి**

**ఇల్లందకుంట,ఏప్రిల్12 :**
అపర భద్రాద్రి ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం లో నిర్వహించే బ్రహ్మోత్సవాలలో భక్తులకు వేసవిలో త్రాగునీరు ఇబ్బంది ఏర్పడకుండా ఉండేందుకు జమ్మికుంట జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల పదో తరగతి 1983- 84 బ్యాచ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.. జెడ్పి మాజీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, దేవాలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు ప్రారంభించారు. జెడ్పి మాజీ చైర్పర్సన్ కనుమల విజయ మాట్లాడుతూ 1983- 84 10వ తరగతి జెడ్పి హెచ్ఎస్ బాలుర పాఠశాల జమ్మికుంట బాల్యమిత్రులు కరోనా సమయం నుంచి సామాజిక సేవలో పాల్గొం టున్నారని గత ఐదు సంవత్సరాలుగా ఇల్లంతకుంట సీతారాముల బ్రహ్మోత్సవాలకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి భక్తులకు సేవలు చేయడం అభినందనీయమన్నారు. దేవాలయ కమిటీ చైర్మన్ రామారావు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు నాలుగు రోజులపాటు భక్తులకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి నీటి సౌకర్యాన్ని కల్పిస్తున్న బాల్య మిత్రుల సేవా సమితి చేయూ తను అభినందించారు. బాల్య మిత్రుల సేవా సమితి అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం పదవ తరగతి చదువుకున్న మిత్రులమంతా బాల్య మిత్రుల సేవాసమితి



ఏర్పాటు చేసుకొని గత ఐదు సంవత్సరాలుగా సామాజిక సేవలో పాల్గొంటున్నామని ఈ క్రమంలో ఇల్లంద కుంట రామాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి వేలాది భక్తులకు నీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. బాల్య మిత్రుల చేతతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, తమకు మొదటి నుంచి సహకరిస్తున్న జెడ్పి మాజీ చైర్పర్సన్ కు కృతజ్ఞతలు తెలిపారు.. చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో దేవస్థాన ఈవో కే సుధాకర్, ఆలయ కమిటీ ధర్మకర్తలు బాల్య మిత్రుల సేవాసమితి అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు, ప్రధాన కార్యదర్శి మంద వెంక రెడ్డి కోశాధికారి డి. సంపత్, బాల్యమితుల సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గావ్ చలో బస్తి చలో

**కోనరావుపేట: ఏప్రిల్.12:** భారతీయ జనతా పార్టీ చేస్తున్నటువంటి పనులు తెలియజేయడ0 కొరకే గావ్ చలో బస్తి చలో కార్యక్రమం నిర్వహించారని కొనరావుపేట మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు తీగల జయశ్రీ అన్నారు మండల కేంద్రంలోని రామన్నపేట గ్రామంలో పలు అభివృద్ధి పనులపై చర్చించడం జరిగింది అలాగే భారతీయ జనతా పార్టీ జెండాలు పట్టుకొని ఊరేగింపుగా వెళ్లడం జరిగింది అనంతరం గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం విజయవంతం చేయడానికి మొదటిసారిగా విచ్చేసిన మహిళా మోర్చా అధ్యక్షురాలు గారికి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొనరావుపేట మండలం మాజీ వైస్ ఎంపీపీ తీగల రవీందర్ గౌడ్ భూత్ అధ్యక్షులు సుధా గోని సాయి కృష్ణ ఉపాధ్యక్షులు గుడిసె మల్లయ్య బుర్ర ఆంజనేయులు కర్ణాకర్ రెడ్డి ఆంజనేయులు సుధాకర్ రాజేశం మహిళా కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.





# రేషన్ బియ్యం ఉచితంగా ఇస్తుంది నరేంద్ర మోడీ

**రేషన్ షాపుల్లో నరేంద్ర మోడీ ఫ్లెక్సీలు పెట్టాలి**

**మాజీ ఎంపిటిసి బిజెపి పార్టీ జిల్లా నాయకుడు గూడెపు జనార్ధన్ రెడ్డి డిమాండ్**


**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 12:**
రేషన్ బియ్యం ఉచితంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇస్తుందని రేషన్ షాపుల వద్ద నరేంద్ర మోడీ ఫ్లెక్సీలను పెట్టాలని మీర్జంపేట్ మాజీ ఎంపిటిసి బిజెపి పార్టీ జిల్లా నాయకుడు గూడెం జనార్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో గాం చలో బస్తి ఛలో శనివారం రోజున నిర్వహించారు రేషన్ షాపులు అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు రేషన్ షాపుల్లో నరేంద్ర మోడీ ఫ్లెక్సీలను పెట్టారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముల్కోజ్ వెంకటేశ్వర్లు చల్ల చంద్రమౌళి ఎండిరఫీ కూసరాజు గుడ్ల నరేష్




గుడిపాటి మనోహర్ రెడ్డి జంగా కిరణ్ రెడ్డి తిరుపతిరెడ్డి వడ్ల మహేందర్ కోటగిరి రమేష్ ఆరెల్లి ప్రదీప్ డాక్టర్ లక్ష్మణ్ డాక్టర్ వేణు బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి విగ్రహానికిమకర తోరణం అందజేత

**కోనరావుపేట:ఏప్రిల్. 12:**



మండల కేంద్రంలోని నిమ్మపల్లి గ్రామంలో గల శ్రీ ఆంజనేయస్వామి జయంతి పురస్కరించుకొని గ్రామానికి చెందిన పబ్బ ఆంజనేయులు గుప్తా తన సొంత డబ్బులతో 50,000 రూపాయల విలువగల మకర తోరణం ఆంజనేయ స్వామికి సమర్పించారు

# తోవ్వ ముచ్చట్లు

వనం మూగబోయింది
వనమంతా పరుచుకున్న
పచ్చదనం కళ తప్పింది
తన చుట్టం..
అందరూ
వనజీవి వనజీవి
అని ప్రేమతో పిలిచే
రామయ్యజి
ఇగ లేదని
ఇగ రాదని
తన బాగోగులు అడగడని
తెలిసిజి
వనం మూగబోయింది..
తనను వనం చేయడానికి
కోట్ల మొక్కలకు
ప్రాణం పోసి
తనకు రూపమిచ్చిన
ప్రాణదాత..
ప్రతీ నోట వన జీవిగా
పిలవబడేజి
ఆదర్శమూర్తి
రామయ్య
ఇగ లేదని
ఇగ రాదని
తెలిసిజి
వనం మూగబోయింది..

మెడలో పలకతో
పల్లెటూరి వాసనతో
అమాయకంగా కనిపిస్తూ
గొప్ప సందేశమైనా
వృక్షో రక్షతి రక్షిత:ను
ఊరు ఊరు
వాడ వాడ
మోసుకెళ్ళినజి
ఆ బక్క పలుచని
రామయ్యజి
ఇగ లేదని
ఇగ రాదని
తెలిసిజి
వనం మూగబోయింది
గొప్ప గొప్ప
చదువులు లేవు
పెద్ద పెద్ద బంగళాలు లేవు!
ఉన్నదల్లా
ప్రకృతి పట్ల అంతులేని ప్రేమ
మనిషిని ప్రకృతితో
కలిపి ఉంచాలనే
సదాశయం..

ఇలాంటి
గొప్ప మానవతావాది
“పద్మశ్రీ” రామయ్య
ఇగ లేదని
ఇగ రాదని
తెలిసిజి
వనం మూగబోయింది.



**డాక్టర్ ఫిరోజ్ పాషా షేక్**
ఎమ్మెస్సీ పీహెచ్డీ
అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ
కాకినాడ యూనివర్సిటీ
హనుమకొండ వరంగల్

# అయ్యప్ప స్వామి దేవాలయంలో వంటశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన



**సుల్తానాబాద్ ఏప్రిల్ 12**
శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం నీరుకుల్ల రోడ్డులో శనివారం ఉదయం అయ్యప్ప స్వామి గుడి వెనుక ఉన్న ఆవరణలో వంటశాల భవన నిర్మాణం కొరకై శంకుస్థాపన(భూమి పూజ) చేయడం జరిగింది. ఇట్టి భవన నిర్మాణానికి డాక్టర్ మాజీ జెడ్పిటిసి అయిల రమేష్ కుమార్ అక్క-బావ లు నల్ల సరస్వతి స్వర్గీయ బాలయ్య రిటైర్డ్ డిఎస్పి కుమారుడు నల్ల సతీష్(ఈశ్వర్)-మణి దంపతులు యూఎస్ఏ ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భవన నిర్మాణ దాతలను దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ఆలయ వ్యవస్థాపక చైర్మన్ శనిగరపు శంకరయ్య, ఆలయ నిర్మాణ దాత అల్లం సత్యనారాయణ-భాగ్యలక్ష్మి, అధ్యక్షులు అబ్బు బుచ్చిరెడ్డి, కమిటీ సభ్యులు మాటేటి శ్రీనివాస్, నాగుల కుమారస్వామి, ఆరెపల్లి రత్నం, టి.కే. తిరుపతి, లెక్కల గంగాధర్, చేపూరి రవీందర్, నల్లవెల్లి సతీష్, గరిగే శ్రీనివాస్, టి.కే.రాజు, ఎల్లె రాజు, పురోహితులు సద్దనపు రవీందర్ ఆచార్యులు మరియు దాతలు అయిల రమేష్ కుమార్, నల్ల మధు-శ్వేత దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.